తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము

పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ

తేది. 08.10.2018

## పత్రికా ప్రకటన

తేది.08.10.2018 రోజున ప్రధాన కార్యదర్శి గారి ఆద్వర్యంలో పంచాయతీ రాజ్, రవాణా, పోలీసు, జె.యన్.టి.యు, ట్రెజరి మరియు విధ్యుత్ శాఖల అధికారులతో జూనియర్ పంచాయతీ సెక్రటరీ పోస్టుల నియామకము కొరకు జరుగు వ్రాత పరీక్ష నిర్వహణ పై సమావేశం నిర్వహించనైనది.

1). కొందరు అబ్యర్ధులు పరీక్ష నిర్వహణ తేదిని మార్పు చేయాలని కోరినారు. కాని అన్ని విషయాలను పరిగణలోకి తీసుకొని. తేది.10.10.2018 (బుధవారం) రోజుననే జూనియర్ పంచాయతీ సెక్రటరీ పోస్టు నందు నియామకము కొరకు వ్రాత పరీక్ష నిర్వహించబడును.

మొదటి పేపర్ సమయము ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నము 12 గంటల వరకు

రెండవ పేపర్ సమయము మధ్యాహ్నము 3 గంటల నుండి సాయంత్రము 5 గంటల వరకు

2). పరీక్షల నిర్వహణ కొరకు తెలంగాణా రాష్ట్రములోని 31 జిల్లాల నుండి (44) ప్రాంతీయ కేంద్రాలలో (1288) పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి పరీక్ష నిర్వహణ విజయవంతంగా పూర్తి చేయుటకు గాను ఎంచాయతీ రాజ్, రవాణా, పోలీసు, జె.యన్.టి.యు, ట్రేజరీ మరియు విధ్యుత్ శాఖల సహకారంతో అన్ని ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగినది.

3). ఇట్టి పరీక్ష నిర్వహణలో అవకతవకలకు ఆస్కారం జరుగకుండా పరీక్ష పత్రాలు జంబ్లింగ్ కోడ్ ద్వారా ప్రత్యేక పద్దతిలో తయూరు చేయడం జరిగినది.

4). అభ్యర్ధులు O.M.R. షీట్ నందు ప్రశ్న పత్రం బుక్‌లెట్ సెంబర్ జాగ్రత్తగా పూరించవలసి ఉంటుంది.

5). చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్‌విజిలేటర్లు పరీక్షా కేంద్రాలలో ఏవిధమైన అవకతవకలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకొనవలసినదిగా కోరనైనది.

6). చీఫ్ సూపరింటెండెంట్లు పరీక్షా కేంద్రములోనికి అభ్యర్ధులను అనుమతించు సమయములో మతపరమైన మరియు సంప్రదాయ పరమైన సెంటిమెంట్లు లేదా మనోభావాలు దెబ్బతినకుండా తగు జాగ్రత్తలు తీసుకొనవలసినదిగా కోరనైనది.

7). గ్రామ రెవెన్యూ అధికారులు (V.R.O.) వ్రాత పరీక్షల సందర్బముగా R.T.C. బస్సులపై కూడా కూర్చొని అభ్యర్ధులు పరీక్ష కేంద్రాలకు చేరుకొనుటకు ప్రయాణించినట్లు గమనించడం జరిగినది. కనుక అభ్యర్ధులు అట్టి సమస్య తిరిగి తలెత్తకుండా ఒకేసారి పరీక్ష సమయానికే అందరూ ప్రయాణించకుండా వీలైనంత త్వరగా పరీక్షా కేంద్రాలకు చేరుకొనుటకు తగు విధముగా ప్రణాళిక వేసుకొని సౌకర్యంగా పరీక్ష వ్రాయవలసినదిగా కోరనైనది.

వికాస్ రాజ్

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి,
పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి

**// by order//**

**Dy. Commissioner, PR&RE**